సూర్య కిరణం స్వచ్ఛ శ్వేతకాంతితో వుంటుంది. ఆ కిరణ ప్రసారం యే రంగులించీ ప్రసారమయితే, ఆ కిరణకాంతి గూడా ఆ రంగులోనే కనిపిస్తుంది. సహజగుణం రావాలంటే, ఆ రంగును తుడిచెయ్యడం తప్ప మరో మార్గం లేదు.


"సుమతీ! సుమతీ!"

భర్త పిలుపు చెవులలో మ్రోగుతున్నా తన పని చేసుకుపోతున్నది సుమతి.

"సుమతీ! ఓ సుమతీదేవిగారూ! కాస్త మీ దర్శనం యిస్తారా! కాచుకొని ఉన్నాడీ భక్తుడు."

"ఆ! ఆ! వస్తున్నానండీ" అంటూ గదిలోకి వెళ్ళింది సుమతి. సుమతి రాగానె చెయ్యి పట్టిలాగి మంచం మీదికి తోశాడు అతను అలా తోయటంతో అస్తవ్యస్తంగా మంచం మీద పడిపోయింది సుమతి. పైట తొలగిపోయింది. రెండు క్షణాలు వెల్లకిలా పడిన ఆమెనే చూస్తూ నిలబడిపోయాడు శేఖర్. అతని చూపుల్ని కనిపెట్టిన ఆమె:

"అబ్బా! ఏమిటండీ ఇది. అవతల నాకు పని వుంది" అంటూ లేవబోయింది ఈ లోపున మెరుపులా మంచం మీదికి వచ్చి ఆమె రెండు భుజాలను అదిమిపటి వెనక్కి తోశాడు శేఖర్. ఆమె ఎంత ప్రయత్నించినా అతను వట్టు వదల లేదు. ముఖం మిదకి వంగి ముద్దులతో మాట్లాడనివ్వకుండా ఉక్కిరి బిక్కిరి చేసేశాడు.




"ఏమిటండీ! మీసాన్నిధ్యం వదలివెళ్ళి గంటే కదండీ అయింది. అప్పుడే యింత తొందరా అబ్బాయిగారికి! - వదలండి. వదలండి- అవతల కాఫీ కలుపుకొని వస్తుంటే మరీ అల్లరి చేస్తున్నారు. తలుపులు తీసేఉన్నాయి. అత్తగారుచూస్తే బాగుండదు."

"చూస్తే చూడనీ! ఆమెకోసం మన సరదాలు పాడుచేసుకుంటామా! అంతగా చూడలేకపోతే వెళ్ళిపోతుంది, ఎక్కడికైనా" అన్నాడు కోపంగా.

"ఎందుకండీ? అలాంటి మాటలు పారేసుకుంటారు అనవసరంగా. అంత కోపం దేనికి."

"డబ్బుమీద మమకారంతో ముసలాడిని పెళ్ళి చేసుకున్న ఆమె మీద కోపం కాక జాలి చూపమంటావా సుమతీ" ఆవేశంగా అన్నాడు శేఖర్. సరిగ్గా అదే సమయంలో తువ్వాలుతో ముఖం తుడుచుకొంటూ "సుమతీ! యింకా లేవలేదా అమ్మా!" అంటూ గుమ్మం దగ్గరకు వచ్చి సౌమ్యంగా పలకరించింది మాధవి. నిజానికి సుమతీ, మాధవీ ఇద్దరూ ఒకే ఈడు అయినా. మాధవి పెద్ద వయస్సుదానిలా అత్తగారి హోదాలో కోడల్ని పలకరించి పనులు చెబుతూ వుంటే. శేఖర్‌కి ఒళ్ళు మంట. ఆమెను ఏమైనా అంటే సుమతి అతనికి అడ్డు వస్తూ వుంటుంది.

"సుమతి ఈ రోజు గది దాటి బయటికి రాదు."

"ఏం! శేఖరం. సుమతికి ఒంట్లో బాగులేదా?" శేఖర్ ఎంత నిర్లక్ష్యంగా మాట్లాడితే మాధవి అంత నిదానంగాను తిరిగి అడుగుతూంది. సుమతి మాట్లాడబోతూవుంటే ఆమె నోరు మూసి "ఏదో అయింది దయచేసి తమరు యిక్కడనుంచి వెళ్ళితే సంతోషిస్తాము" అన్నాడు రోషంగా. వెంటనే ద్వారం వద్దకు వచ్చి తలుపులు మూసేశాడు. పది నిమిషాలు దాటకముందే మాధవి తలుపు కొట్టింది.

"సుమతీ! యిదిగో కాఫీలు తెచ్చాను తాగండి. నా మీద కోపం అహార పానీయాల మీద చూపొద్దని శేఖర్‌కి చెప్పు" అంటూ అక్కడ వున్న బల్లమీద కాఫీ కప్పులు పెట్టి వెళ్ళిపోయింది మాధవి.

# సుమతీ మాధవీయం

భోగరాజు గుణసుందరి




సుమతి ఈ యింటికి కాపరానికి వచ్చి పదిహేను రోజులయింది అప్పటినుండి అత్తగారిపట్ల తనభర్త ధోరణి ఆమెకేమీ అంతుపట్టకుండా ఉంది. ఎప్పుడూ భార్య ఎదురుగా ఉండాలంటాడు గదిదాటి వెళితే వెంటనే పిలుస్తాడు. భార్య అత్తగారితో మాట్లాడితే అమితమైన కోపం అతనికి.

సుమతి మౌనంగా లేచి భర్తకు కాఫీ యిచ్చి తను అతని ప్రక్కనే కూర్చుంది.

"శ్రీవారు ఈరోజు ఆఫీసుకు వెళ్ళాలి. దేవిగారికి జ్ఞాపకముందో లేదో!" అతనిలో యింతకుముందున్న చిరాకంతాపోయి ఉత్సాహంగా భార్యతో అన్నాడు.

"తెలుసు. మీరు ఇవాళ వెళతారని. అందుకే తొందరగా లేచి టిఫిన్ తయారు చేయిసున్నాను. మీరేమో వున్నదానికి లేనిదానికి గొడవచేసి హడావిడిపడిపోతున్నారు" అంది గోముగా. "ఊ! కాఫీతీసుకోండి."

కాఫీ తీసుకొని "మరి అదో" అన్నాడు శేఖర్.

"ఏమిటీ! చక్కెరా?"

"కాదు. అంతకన్నా తీయనిది."

"బెల్లమా?"

శేఖర్ వకాలిన నవ్వి "బెల్లం కాఫీలు మీ యింట్లో. మాకా అలవాటు లేదు. మరి చెప్పుకోలేవా?"

"ఉహూ!"

"ఓడిపోయావు చూశావా? చుంబనం. అంటే ముద్దే మొద్దూ" అన్నాడు ఆమెకే ఒక ముద్దు యివ్వబోతూ.

"సరిసరి అవన్నీ తరువాత. ముందు కాఫీ తీసుకోండి- మళ్ళీ చల్లారిపోతుంది." అంటూ అతని నోటికి అందించింది కాఫీ కప్పు. రెండు గుక్కలు తాగి తిరిగి ఆమె నోటికి అందించాడు శేఖర్. సుమతి సిగుతో మెలికలు తిరిగిపోతూ రెండు గుక్కలు తాగి యిక చాలన్నట్లు చేతితో వారించింది. మిగతా కాఫీ 'మహాప్రసాద'

మంటూ తాగేశాడు శేఖర్.

"స్నానానికి నీళ్ళు పెడుతున్నాను రండి" అంటూ బయటికి నడిచింది సుమతి.

సుమతీ, శేఖరుల పెళ్ళి అయి పదిహేడు రోజులయింది. ఈ పదిహేడు రోజులూ శేఖర్ సుమతిని ఒక్క క్షణం కూడా వదలటంలేదు. సుమతికి భర్త తన పట్ల చూపుతున్న తీరు ఏమీ అర్థం కావటం లేదు. ఇది నిజంగా భార్య పైన ప్రేమా! లేక క్రొత్తగా పెళ్ళయింది కనుక తాత్కాలిక వ్యామోహమా? శేఖర్ ఎక్కడ వుంటే సుమతి అక్కడవుండాలి ఆఖరుకు సుమతి స్నానానికి వెళ్ళి రావటం పది నిముషాలు ఆలస్యమయితే సుమతీ, అని వెంటనే పిలుపు.

సుమతికి భర్త తనపై ఎంత ప్రేమాభిమానాలు కురిపిస్తూ ఆమెను సంతోష పెడుతున్నా అత్తగారిని చూస్తే అతనికి గల ద్వేషానికి కారణం ఊహించుకోలేక పోవటంతో మనస్సులో కొంత అశాంతి చోటు చేసుకొంది - ఆమెకు.

శేఖర్ ఈ రోజు ఆఫీసుకు వెళతాడు ఒంటిగంటకుకానీ తిరిగిరాడు. ఈ లోపున అత్తగారు మాధవితో మాట్లాడి సంగతేమిటో తెలుసుకోవాలి అనుకుంటూ బాత్ రూమ్‌లో నీళ్లుపెట్టి వెళ్ళి శేఖర్ని పిలిచింది. అతను బాత్‌రూంలోకి వెళుతూంటే తనూ తువ్వాలుపట్టుకొని అతనినిఅనుసరించింది. శేఖర్ లోపలికి వెళ్ళి తలుపు వేస్తున్నట్లే అభినయించి తువ్వాలు అందివ్వబోతున్న సుమతి చేయి పట్టుకొని లోపలికి లాగి తలుపు మూసేశాడు. అతను పట్టి లాగటంతో ఆమె అతని ఛాతీమీద పడింది. శేఖర్ ఆమెను గట్టిగా హత్తుకుంటూ "ఇవాళ నుంచి నేను ఆఫీసుకు వెళ్ళిపోతున్నాను. ఇన్నాళ్ళలాగ నేను నీతో గడపటం సాధ్యంకాదు. ఈ పదిహేను రోజులు నిజంగా చాలా హేపీగా గడచిపోయాయి. ఈ మన అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా, సరదాగా ఒక ఆట ఆడదాం అంటూ చెంబుడు నీళ్ళు తీసి తన ఒంటి మీద పోసుకున్నాడు. ఆమె అతనికి వీపు రుద్దటానికి సబ్బు తీసి. శేఖర్ వైపు తిరిగేలోగానే శేఖర్ చెంబుతో నీళ్ళు తీసి ఆమె మీద గుమ్మరించుతూ పకపకా నవ్వుతున్నాడు.

"అబ్బా ఏమిటండీ! మీ పెంకితనం మరీ మితిమీరిపోతున్నది. ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు. అయినా నేను బట్టలు కూడా తెచ్చుకోలేదు. ఇప్పుడెలా" అంటూ చిరుకోపం నటించింది సుమతి

"పర్వాలేదులే నేను ముందు వెళ్ళి తెస్తాను."

## ఆనందమార్గం

### మరి నీకో

శ్రీశ్రీకి అవార్డ్ ప్రదానం అనంతరం రూమ్ నెంబరు 125కు వచ్చాక, న్యూ ఉడ్‌లాండ్స్ హోటల్లో రూమ్ సర్వీసింగ్, మీల్స్ లేవని కబురొచ్చింది. అప్పుడు శ్రీశ్రీ- ఇంటికి ఫోన్ చేస్తే - నాకు పదకొండున్నరయినా పన్నెండయినా చిన్న అట్టువేసి పెడతారు మావాళ్ళు చాలు-మరి మీకో, అని మిగతా మిత్రుల గురించి అడిగి, లారెల్ అండ్ హార్డీ సినిమాలోని ఒక సన్నివేశం గురించి చెప్పారు. రోజల్లా ఏవో తెలివితక్కువ పనులు చేసి రాత్రి యింటికి వెళ్ళే ముందు- లారెల్ హార్డీతో అంటాడ్ట 'నాభార్యకు చెప్పడానికి నాకో కారణం తట్టింది మరి నీకో' అని.

### రెండు శ్రీలు

శ్రీశ్రీ గారికి చిన్న పార్శెలు బహూకరించగా అది పై జామ జేబులో పెట్టుకుంటూ 'నక్కబొక్కకు నాలుగు దారులు' అన్నట్లునాకు నాలుగు జేబులున్నాయి అని తన జేబులు చూపెట్టగా - 'చొక్కాకు రెండు జేబు లెందుకండీ మీకు' అని ఒకరు అడిగారు.

'రెండు శ్రీలున్నాయి కదండీ అందుకని రెండు జేబులు' అన్నాడు చపీమని మరో మిత్రుడు.

---

ఈ రకంగా జలకాలాటలు ఒక అరగంట వరకు జరిగేయి. తలుపు తెరచి ముందు బయటికి తొంగిచూసిన శేఖరం "సుమతీ! ఎవరూ లేరు. గదిలోకి పోదాం పద" అంటూ ఆమె చేయిపట్టుకొని తడి చీర కట్టుకున్న సుమతికి మరింత దగ్గరవుతూ ఆమెతోసహా బయటకు వచ్చాడు శేఖర్.

అనుకోకుండా మేడమీదనుంచి వస్తున్న మాధవి వీళ్ళను చూసి సిగ్గుపడి వెనక్కు తిరిగి వెంటనే మళ్ళీ మేడమీదకి వెళ్ళిపోయింది.

"ఏమిటండీ! ఆమె ఏమనుకుంటారు?"

"ఎవరేమిఅనుకుంటే మనకేమోయ్"

సుమతి టిఫిన్ తెస్తానంటూ వెళ్ళింది. అప్పటికే మాధవి ప్లేటులో ఉప్మా సర్దుతూ సుమతిని చూసి చిరునవ్వుతో "రా! అమ్మా సుమతీ! ఇదిగో ఈ రెండు ప్లేట్లూ పట్టుకెళ్ళు. చూడూ మీ ఆయన కాస్త అల్లరివాడు. అతని సంగతి అర్థం చేసుకోటానికి యింకా నీకు కొంతకాలం పట్టవచ్చు."

సుమతి మాధవి వైపు నిశితంగా ఒకమారు చూసింది. లేత గులాబీ రంగు జరీ చీర - అదే రంగు జాకెటు - వేసుకొని సింపుల్‌గా రెండు పేటల చంద్రహారం మాత్రమే వేసుకుంది. మాధవి అలంకరణ సుమతికి చాలా నచ్చింది. ఆ కళ్ళలో ఎంత కాంతి? ఎదుటి మనిషితో ఎప్పుడు ఎలా మాట్లాడాలో ఆమెకు వెన్నతోపెట్టిన విద్యలాగుంది. అందంలో, ఆదరణలో ఆమె ముందు తాను దిగదుడుపేనేమో? అన్న అనుమానంకూడా సుమతికి కలగక పోలేదు. మరి ఇటువంటి వ్యక్తిపై తన భర్తకు అసహ్యం దేనికి? ఈ రోజు ఏమైనా ఈ రహస్యం తెలుసుకొని తీరాలి అనుకుంటూ భర్తకు టిఫిన్ తీసుకు పోయింది సుమతి. శేఖర్‌ను ఆఫీసుకు సాగనంపి మేడ ఎక్కి మాధవి వద్దకు వెళ్ళింది సుమతి.

గదిలో ఏదో ఫొటోని దీక్షగా చూస్తూ సోఫాలో కూర్చొని ఉంది మాధవి. తన ఉనికి తెలియజేస్తూ పొడిగా దగ్గింది సుమతి. మాధవి కొంత తడబడి గాబరాగా ఫొటోని అల్మారాలో పెడేస్తూ- చిరునవ్వుతో "రా సుమతీ రా! అక్కడే ఆగిపోయావేం?" అంటూ సుమతిని ఆహ్వానించింది.

సుమతి మాధవి తడబాటు చూసి ఏమిటి ఈ విధ నన్నుచూసి తడబడుతూంది? ఆ ఫొటో ఎవరిది? నన్ను చూడగానే ఆ ఫొటోను దాచివేయటంలో ఆంతర్యం ఏమిటి? పెళ్ళికి పూర్వం ఎవరినైనా ప్రేమించి మోసపోయిందా? కానీ అంత తొందరపడే వ్యక్తిలా కనిపించటంలేదే? ఇలా అనేక విధాలుగా ఆలోచిస్తూ మెల్లగా వచ్చి సుమతి మాధవిప్రక్కన సోఫాలో కూర్చుంది.

మాధవి సుమతి తల చేతితోనిమురుతూ "మీ ఆయన ఆఫీసుకు వెళ్ళేడా" అని అడిగింది.

"ఊఁ"

"ఏమిటి ఊఁ! ఏదైనా మాట్లాడు ఈ పదిహేను రోజులు మీకు స్వర్గంలో విహరిసున్నట్లుగా వుంది కదూ!" అంది మందహాసంతో మాధవి. సుమతి సిగుతో మొహం దించుకుంది. "చూడు సుమతీ, నీవు ఏదో బిడియపడుతున్నావు. నీకు నేను వరసకు అత్తను అయినా మనం స్నేహితుల్లా వుందాం. లేదా నీవు నన్ను 'అక్కా' అని సంబోధించినా సంతోషమే నాకు" అంది మాధవి.

"అది కాదండీ-అదే" అంటూ సుమతి తడబడింది.

"ఏమిటి సుమతీ! అడుగు. నా దగ్గర నీకు భయం ఎందుకు? అయినా ఇదిగో నీకు ముందే చెప్పేను నన్ను అత్తగారిలా గౌరవించవద్దని. "మీరు" అంటే నాకు చాలా బాధగా వుంటుంది స్నేహితుల మధ్య గౌరవాలు వుంటే మనసుకు దగ్గరగా కాలేం సరే నువ్వు అడగాలనుకున్నది ఏమిటో నేను చెప్పనా?" అంది మాధవి "ఏమిటో?" అన్నట్లు కళ్ళెత్తిచూసింది సుమతి మాధవి వైపు. "చెప్తాను. నువ్వు ముందు ఈ మూగనోము విడిస్తే" లాలనగా అంది మాధవి సుమతి చిన్నగా నవ్వి "చెప్పండక్కా" అంది

"ఇదిగో మళ్ళీ నాకు కోపం తెప్పిస్తున్నావు. "అండీ" ఏమిటి అక్కా అని పిలువు-చాలు." నవ్వుతూ అంది మాధవి.

"అసలు నువ్వు ఇలా భయపడుతూ 'లేడి పిల్లలా' ఉంటావేమిటి? సరదాగా-చలాకీగా ఉండాలిగానీ- అందులో క్రొత్తగా పెళ్ళయిన అమ్మాయివి. ఎంతో ఉత్సాహంగా ఉండాల్సింది" అంటూ బుగ్గను పట్టుకు సాగదీసింది.

"అక్కా నేను అడగబోయే విషయం ఏమిటో తెలుసునన్నావు. అయితే చెప్పు చూద్దాం" అంది సుమతి.

"నీ మావగారు ఎక్కడా కనిపించటం లేదనేనా నీ సందేహం. అంతేనా అంది మాధవి. అక్కా నువ్వు ఓడిపోయావు. మావయ్యగారు బొంబాయిలో వ్యాపార రీత్యా మూడు నెలలుగా వుంటున్న సంగతి నాకు తెలుసు. కానీ...."

"కానీ ఏమిటి?" సుమతి అడగబోయే విషయమేమిటో సూక్ష్మగ్రాహి అయిన మాధవి తెలుసుకోగలిగింది.

"అక్కా" అంటూ సుమతి నోరు తెరచి అడగబోయేలోపలే "సుమతీ" అంటూ శేఖర్ గొంతు క్రింద వినిపించగానే ఆమె మొహంలో వెంటనే భయం ఆవహించింది. ఈయన ఇంత వేగిరం వచ్చేశారేమిటి? తను అడగాలనుకున్నది అడగనేలేదు. ఏమిటో అనవసరమైన కబుర్లతోటే కాలయాపన అయిపోయింది. అయినా తనకి మాధవిని సూటిగా అడిగే ధైర్యం వుండటం లేదు. అనుకుంది సుమతి సుమతి గదిలో అడుగు పెట్టేసరికి శేఖర్ బట్టలు మార్చుకొని మంచం మీద పడుకొని ఆలోచిస్తున్నాడు సుమతి మంచం మీద శేఖర్ ప్రక్కనే కూర్చొని "భోజనానికి లేవండి" అంది. శేఖర్ మాట్లాడలేదు. కనీసం ఆమె వైపు చూడనైనా లేదు. "శ్రీవారు అలిగినట్లున్నారు- కారణం తెలుసుకోవచ్చా?" అంది సుతారంగా అతని తలమీద చెయ్యి వేస్తూ. "సుమతీ! నిన్ను విడచి నేను ఒక్కక్షణం ఉండలేనని నీకు తెలుసుగదా!" అన్నాడు శేఖర్. సుమతి ఉలిక్కిపడింది. తను మేడమీంచి రావటం చూసేశాడని భయపడింది. సుమతి మౌనం చూసి "ఏం! చెప్పు నిజం అవునా? కాదా? ఆఫీసు వాళ్ళకి బుద్ధుండక్కరలేదూ! క్రొత్త పెళ్ళి కొడుకును అనేనా ఆలోచించకుండా నన్ను రెండు రోజులు కేంపు వెళ్ళరమ్మంటారా!" సుమతి మనసు తేలికపడింది. అయినా అలాఅడుగుతున్న భర్తకు ఏం సమాధానం చెప్పాలో అర్థంగాక "పోనీ నేను కూడా మీతో వెళ్దామా" అంది. "వీల్లేదు సుమతీ! అది కుదురదు. నాతో మరో ముగురు వస్తారు. ఇంతమందికీ ఒకేరూము చూస్తారు. మాతో పాటు నువ్వు ఉండటం కష్టం. అయినా రెండురోజులు నిన్ను విడచి ఉండాలంటే" అంటూ సుమతిని దగ్గరకు తీసుకోబోయాడు శేఖర్. "అబ్బా! వదలండీ!" అంటూ భోజనం ఏర్పాట్లకు బయలుదేరింది సుమతి. మర్నాడు శేఖర్ ఉదయం 5 గంటలకే కేంపుకి వెళ్ళిపోయాడు.

సుమతి శేఖర్‌ను సాగనంపి మేడమీదికి చూసింది. తలుపులు తీసే వున్నాయి. అత్తయ్య అప్పుడే లేచినట్లున్నారే అనుకుంటూ బాత్రూంవైపు చూసింది. బాత్‌రూమ్ అంతా ఖాళీగానే వుంది. మాధవి క్రింద ఎక్కడా లేకపోవటంతో మేడ ఎక్కింది. గదిలో అడుగు పెడుతూనే ఆశ్చర్యపోయింది. గదంతా ఖాళీగా ఉంది. టేబిల్‌మీద ఏదో కాగితంలా కనబడితే చూసింది. అది ఒక కాగితంలా కాదు. చిన్న సైజు పుస్తకంలా వుంది. దాని మీద చిన్న కాగితం. అందులో సుమతిని సంబోధిస్తూ ఏదో వ్రాసి వుంది. గబగబా ఆ నాలుగు లైనులు చదువుకుంది సుమతి.

"ప్రియమైన సుమతికి,

నీ భర్త శేఖర్‌కి, నాకు సంబంధించిన విషయాలు అన్నీ దీంట్లో ఉన్నాయి. నేను నీ మావగారి దగ్గరకు వెళ్ళిపోతున్నాను. మీరిద్దరూ ఎటువంటి అరమరికలు లేక ఆనందంగా, అన్యోన్యంగా ఉంటారని మీ యిద్దరి దాంపత్యం వెయ్యేళ్ళ పండుగ కావాలని ఆశీర్వదిస్తూ మీ నుంచి సెలవు తీసుకుంటున్నాను!

ఇట్లు
నీ అత్త-మాధవి.

అక్కడే సోఫాలో కూర్చొని పుస్తకం తెరచింది సుమతి.

"అవి నేను శేఖర్ మద్రాసులో కాలేజీలో చదువుకుంటున్న రోజులు. మేమిద్దరం ప్రేమించుకున్నాము పెళ్ళిచేసుకోవాలనుకున్నాము. యిదరంకూడా తల్లిలేనివారం కావటంవలన ఒకరినొకరం ఎక్కువగా అభిమానించుకొని మాతృప్రేమ మాధుర్యం గురించే ఎక్కువగా చర్చించుకొనే వాళ్ళం. పరీక్షలు దగ్గరపడ్డాయి. దీక్షగా చదివి యిద్దరంకూడ పరీక్షలు బాగా వ్రాశాము. పరీక్షల ఆఖరు రోజున యిద్దరం కలుసుకున్నాము. శేఖర్ వాళ్ళ నాన్నగారితో చెప్పి త్వరలో ముహూర్తం పెట్టించి త్వరలో నన్ను తన దానిగా చేసుకుంటానన్నాడు. యిద్దరం ఎంతో సంతోషంగా వున్నాము.

# పౌర్ణమి వైపుగా-

పడమటి మబ్బు మసకల్లో
పోడుగాలికికూడా చలించక
పడివుంది పంచమి చంద్రవంక
మూర్ఛలో.
కొమ్ములిన్ని కలుపుతూంది
పూర్ణత్వం సూచించే మందరేఖ.

ఇంకా పదిరోజులుంది పౌర్ణమి
అందాకా అవసరం ఓరిమి
ఎదురు చూస్తూ కూచోడంకాదు
ఎదురు నడుస్తూ పోవడం
కర్తవ్యం—
సూచ్యం వాచ్యమయేందాకా
వ్యంజన వాస్తవంగా మారేదాకా
రేఖ బింబమయేలా క్రమంగా
రాకాచంద్రుడుదయించేటంత దాకా
ఈ ఎదురుకోలు.

— కె. వి. రమణారెడ్డి

భవిష్యత్తు తలచుకుంటూ ఎన్నెన్నో రంగురంగుల కలలు గన్నాము. మా నాన్నగారు నన్ను తీసుకొని వెళ్ళటానికి వచ్చేరు. శేఖర్‌ని ఆయనకి పరిచయం చేశాను. రైలు టైమ్ అయిపోవటంవలన శేఖర్ గూర్చి మా ప్రేమాయణం గూర్చి నాన్నగారితో చెప్పటంజరగలేదు. రైలు ఎక్కేక చెప్పవచ్చులే అని నేను కూడా ఊరుకున్నాను. మా సామాను అదీ సరిగ్గా సర్దుకొని రైలులో కూర్చొనే సరికి నాన్నగారి స్నేహితులు రావుగారు కనబడటంతో ఆయనతో కబుర్లలో పడ్డారు. నేను ఏదో పుస్తకం తీసి శేఖర్ విషయం నాన్నగారితో ఎలా మొదలుపెట్టటమా? శేఖర్ వాళ్ళ నాన్నగారు ఏమంటారు? శేఖర్‌తో నా జీవితం ఎలా వుంటుంది. అని పరివరివిధాల ఆలోచిస్తూ ఏదో ఊహాలోకాలలో వుండగా నాన్నగారు అమ్మా! మాధవీ అంటూ పిలవటంతో అటు తిరిగేను. నాన్నగారికి గుండె నొప్పి వచ్చింది- గుండె పట్టుకొని బాధపడుతున్నారు. నాకు ఏం చేయాలో తోచలేదు. "ఎలాగండీ రావుగారూ" అన్నాను.

"పర్వాలేదమ్మా భయపడకు" స్టేషన్‌లో రైల్వే డాక్టరుకు చూపిద్దాంలే అన్నారు. నాన్నగారు బాధను ఓర్చుకోలేకుండా ఉన్నారు. నాన్నగారు ఆయాసపడుతూనే నన్ను ఆయనకు అప్పగింతలు పెడుతున్నారు. రావుగారు ఆయనకు ధైర్యం చెపుతున్నారు. ఎందుకో నాకు భయం వేసింది. మళ్ళీ స్టేషను రాకుండానే నాన్నగారు కన్నుమూశారు. ప్రక్క స్టేషనులో దిగిపోయాము. మిగతా కార్యక్రమాలన్నీ రావుగారే చూసుకున్నారు. ఏడుస్తున్న నన్ను ఓదార్చి తన కోడలిగా చేసుకుంటానన్నారు. ఆయన ఆ మాట అనగానే నా మనసులో శేఖర్ మెదిలాడు. ఈ విషయం శేఖర్‌కు తెలియటం ఎలా! నేను ఈయన బారినుంచి తప్పించుకొనటం ఎలా? ఇదే నా ఆలోచన. "నన్ను మా వూరికి దిగబెట్టండి మామయ్యా గారూ!" అన్నాను. మీ ఊరు వెళ్ళి ఏం చేస్తావమ్మా! రేపు మా ఊరు వెళదాములే. ఈపాటికి మావాడు కూడా వచ్చే వుంటాడు" అన్నారు. రావుగారికి పెద్ద వయసు వుండదు. నలభై అయిదు సంవత్సరాల లోపునే వుంటుంది. అయినా నలభై సంవత్సరాలు లోపులా కనబడతారు. ఆయనకు పెళ్ళీడుకొచ్చిన కొడుకు వున్నాడంటే ఎవరూ నమ్మరు. అందం - ఐశ్వర్యం రెండూ వుండటంతో మరీ హుందాగా వున్నారు. ఆయన మాటను కాదనలేకపోయాను. ఆ సమయంలో ఆయనే నాకు ఏకైక రక్షకుడుగా కనిపించాడు. ఆయన కొడుకుతోనే నాకథ చెప్పుకొని ఈ గండం నుంచి బయటపడాలని, ఆయనతో వెళ్ళాలనే నిశ్చయించుకున్నాను. ఆ రోజు హోటలులో బసచేశాము. నాన్నగారు పోయిన దిగులుతో - శేఖర్ మీద ఆలోచనలతో నాకు అన్నపానీయాల మీద ఆసక్తి పోయింది. ఫలితంగా నీరసంతో మంచం మీద వాలిపోయాను. గాఢ నిద్ర పట్టేసింది. ఆ రాత్రి ఉరుములు మెరుపులతో పెద్దవాన ప్రారంభమయింది. కిటికీలోంచి జల్లు వస్తూ వుంటే తెలివి వచ్చి కిటికీ మూసి పడుకున్నాను. ప్రక్క-రూములో రావుగారు పడుకున్నారు. అర్ధరాత్రి ఎందుకో భయం వేసింది. ఆయన్ని లేపుదామని మంచం దిగేసరికి లైట్లు ఆరిపోయాయి. మెల్లగా తడుముకొంటూ ద్వారం వద్దకు వెళ్ళేను. గడియ తీసి అవతలకు వెళ్ళబోయాను. ఈ లోపున ఎవరో నన్ను బలవంతంగాలోనికి నెట్టి తలుపులు గడియవేసి నా చెయ్యి పట్టుకొని దగ్గరగా లాక్కొని రెండో చేత్తో నా నోరు మూసేరు. నేను అరుద్దామని, అతని చేతులు విడిపించుకోవాలని విశ్వప్రయత్నం చేశాను. ఫలితం శూన్యం. ఆ పెనుగులాటలో నేను అలసిపోయాను. కామసర్పం నన్ను కాటు వేసింది. సుమతీ నా జీవితం పతనమయింది. విధి నన్ను వెక్కిరించింది. మళ్ళీ నాకు తెలివి వచ్చేసరికి డాక్టరుగారూ, రావుగారూ ఎదురుగా కనిపించేరు. మరేం భయంలేదు. అమ్మాయి బాగా భయపడిపోయింది. ఈ మందులు వాడండి అన్నారు.

రావుగారు ఆయన వెనకే వెళ్ళేరు. "వాళ్ళ నాన్నగారు పోయిన దిగులేనంటారా డాక్టరుగారూ?" అని అడిగేరు. కాదు "ఇది రేపింగ్ కేస్" అని డాక్టరు వెళ్ళిపోయాడు. నా సంగతి రావుగారికి కూడా తెలిసిపోవటంతో నాకు మరీ భయం వేసింది. ఉన్న ఒక్క దిక్కూ కూడా లేకుండా చేశావా భగవంతుడా! నా మీద నీ కెందుకింత నిర్దయ. నేను చేసిన పాపమేమిటి.... పోనీ ఈ విషయాలు అన్నీ శేఖర్‌కు తెలియజేస్తే.... ఏ మొహం పెట్టుకొని వ్రాస్తాను. వ్రాసినా ఈ వాసన చూసిన పువ్వును అతను స్వీకరిస్తాడా? శేఖర్ సమ్మతించినా నేను మాత్రం ఎలా అతన్ని స్వీకరించగలను. అలా చేస్తే శేఖర్‌కు ద్రోహం చేసినట్టు కదా? పవిత్ర ప్రేమను పాపపంకిలం చేసినట్లు కాదా? లేదు. స్వార్థం ప్రేమపై విజయాన్ని ఎన్నడూ సాధించ లేదు. ఈ విషయం శేఖర్‌కుతెలియకుండావుండటమే మంచిది అని ఒకనిర్ణయానికివచ్చాను నీరసంగా ఉండటంతో మళ్ళీ నిద్రపట్టేసింది. నాకు మళ్ళీతెలివివచ్చిచూసేసరికి నేను ఒక పెద్దభవనంలోని ఒక గదిలో ఒక మంచి పట్టుపరుపు మంచంపై పడుకొని వున్నట్లు తెలుసుకున్నాను. ఇంతలో మావగారు వస్తున్న అలికిడి విని లేవబోయాను! "పడుకో అమ్మా! పడుకో-యిది మన యిల్లే! భయపడకు. ఏమిటోనమ్మా! నిన్ను ఆ హోటలులో దింపి నేనే ఒక విధంగా నీ జీవితాన్ని...." అంటూ ఏదో చెప్పబోతూ వుంటే నేను అడ్డు తగిలి "అలాగేమీ అనుకోకండి రావుగారూ! మీరు సదుద్దేశంతో నాకు దారి చూపించాలనేగాక చివరకు మీ కోడలిగా కూడా నన్ను స్వీకరించాలనుకున్నారు. కానీ విధి నాపై పగ పూనింది. ఇది కేవలం నా విధివ్రాత. ఇందులో మీ దోషమేమిటి చెప్పండి." అన్నాను. నా మాటలతో రావుగారిలో కొంత సంతృప్తిని. వెలుగు రేఖను నేను చూడకలిగేను. "సరేనమ్మా నువ్వు తేరుకున్నాక తతిమ్మా విషయాలు మాట్లాడుకుందాము. మా శేఖరు మొన్ననే వచ్చి ఏదో ఇంటర్వ్యూకి వెళ్ళేడట. అదీ ఒకందుకు మంచిదే అయింది." ఏ శేఖర్ అని అనబోతున్న నాకు ఎదురుగా టేబిల్ మీద శేఖర్ ఫొటో చూసి నిర్ఘాంతపోయాను. భగవంతుడా! ఇంకా నా జీవితంతో ఆటలాడుకోవాలనే అనుకుంటున్నావా? నిజంగా నీ స్పోర్ట్స్‌మన్ స్పిరిట్‌కి మెచ్చుకోవలసిందే! అని హేళనగా నవ్వుకున్నాను అంతకన్నా ఏమిచేయగలను చెప్పు. భగవంతుడు నన్ను చేరవలసిన చోటికే చేర్చాడు. కానీ ఈ యింటికి కోడలి నయ్యే అర్హత నేను కోల్పోయేనే! అమాయకుడైన శేఖర్‌కు మలినపడిన శరీరాన్ని అర్పించి అతనిని మోసం చేయలేను. రావుగారు కూడా దీనికి ఎంత మాత్రం సమ్మతించరు. మరి నా గతి ఏమిటి!.... ఏమిటి! అనుకుంటూ ఎంతో సేపు విచార సముద్రంలో ఈదులాడేను. "సుమతీ నీవు బాగా విశ్రాంతి తీసుకో! భోజనం పంపిస్తానమ్మా" అంటూ వెళ్ళిపోయారు. ఒక నాడు రావుగారు నన్ను మేడమీదికి రమ్మని కబురు పంపేరు. నేను వెళ్ళగానే నన్ను ఆప్యాయంగా ఆహ్వానించేరు. నేను ఆయన కెదురుగా కూర్చున్నాను. అప్పుడు రావుగారు నన్నుచూసి "చూడమ్మా! సుమతీ! నేను నిన్ను తీసుకొనివచ్చింది నా కోడలిగా చేసుకుందామని. కానీ విధి మనతో ఆటలాడుకుంది. జరిగిన దుస్సంఘటనను

మరచి శేఖర్‌కిచ్చి నీకు పెండ్లి చేయగలిగేటంత విశాల హృదయం నాకు భగవంతుడు ప్రసాదించనందుకు చాలా విచారిస్తున్నానమ్మా! నేనేకాదు. ఏ కన్న తండ్రీ అలా చేయలేడేమో! అందుకు నన్ను క్షమించు. నీకేమీ అభ్యంతరం లేకపోతే నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను. నీకు యిష్టమైతే శేఖర్ వచ్చేలోపునే మన వివాహం జరిగిపోవాలి. మరొక విషయం మాధవీ! కేవలం నీపై జాలితో- నీ పరిస్థితి చూసి ఏదో నిన్ను ఉద్ధరించాననే పేరు తెచ్చుకోడానికే నిన్ను పెండ్లి చేసుకోవాలని అనుకుంటున్నానని మాత్రం భావించకు. ఇందులో నాస్వార్థంకూడా కొంత వుంది. నీది మంచి మనసు. శేఖరు చిన్ననాటే తల్లిని పోగొట్టుకున్నాడు. మాతృ హృదయం అంటే ఏమిటో వాడికి తెలుపగలవనే నా ఆశ. ఈ భవనం ఎన్ని అలంకారాలతో శోభలతో అలరారుతున్నా ఏదో వెలితి కొట్టవచ్చినట్లు కనబడుతూనేవుంది. ఇందుకేనేమో ఇల్లాలు లేని యిల్లు - అడవిని కాచిన వెన్నెల ఒకటే నంటారు. నీవు నా సహధర్మచారిణివై ఈ యింటికి "వెలుగు" ప్రసాదించగలవని నా ఆశ. అంతే! నీకు యిష్టం లేకపోతే మాత్రం బలవంతంలేదు. ఏసంగతీ రేపుఆలోచించిచెప్పు అన్నారు రావుగారు. రావుగారు ఇలాంటి నిర్ణయానికి వస్తారని నేను కలలోకూడా ఊహించలేదు.... ఆయన నిర్ణయం నన్ను విభ్రాంతురాలిని చేసింది. ఒకరికి మనసు, ఇంకొకరికి శీలాన్ని అర్పించిన నన్ను ఆయన గృహిణిగా స్వీకరిస్తానంటే నాలాంటి నిర్భాగ్యురాలికి అంతకన్నా మంచి "నీడ" లభించటం దుర్లభమని నా అంగీకారాన్ని ఆయనకు తెలియజేసేను. ఆ సమయంలో రావుగారు నాకొక మహోన్నత వ్యక్తిగా- భగవంతుడు తనకోసమే ఆయనను సృష్టించినట్లుగా- శేఖర్‌కన్న వేయిరెట్లు ఉత్తముడుగా భావించుకున్నాను. ఆయనలాంటి మనసు అందరికీ వుండదు- బహుశా! నీవుకూడా దీనిని అంగీకరించక తప్పదు అనుకుంటాను.

కోవెలలో నిరాడంబరంగా మా వివాహం జరిగిపోయింది. మా వివాహం గూర్చి ఇంటా, బయటా గుసగుసలు లేచేయి. దైవంలాంటి రావుగారికి నిందలు వస్తూ వుంటే బాధనిపించేది. రావుగారు కొడుక్కి మొహం చూపించలేక పెళ్ళి అయిన మూడవరోజే ఇంటి బాధ్యతలు నాకు అప్పగించి వ్యాపార మిషతో బొంబాయి వెళ్ళిపోయారు. ఇంట్లో నేను ఒక్కదాన్నే! శేఖర్ని ఎదుర్కోడానికి ఎందుకో నాకు భయం వేసింది. శేఖర్ వచ్చేడు. నన్ను, నా మెడలో నల్లపూసలు చూసి ఒక్కక్షణం విస్తుపోయాడు ఒక్కక్షణంలో అతని ముఖంలో క్రోధం కసిచోటు చేసుకున్నాయి. "ఓహో-తమరా. ఈ ఊళ్లో అడుగు పెట్టగానే మా నాన్నగారు పెళ్ళి చేసుకున్నారూ, ఆవిడ చాలా అందమయినదీ అంటే సంతోషించేను. కానీ మరీ యింత చిన్నదానివి - అందాల రాశివి నిన్ను చేసుకున్నారంటే — నీ అందంతో ఆయన్ని నన్నూ మోసం చేసి డబ్బు కోసమే ఆయన్ని పెళ్ళాడిన నిన్ను క్షమించలేను" అంటూ కోపంగా ఆ రోజే బట్టలు సర్దుకుని వెళ్ళిపోయాడు తరువాత నిన్ను పెళ్ళిచేసుకొని నిన్ను వెంటబెట్టుకు వచ్చేడు. ఆనాడు నా సంతోషానికి మేరలేదు. శేఖర్ యింత త్వరగా వివాహితుడౌతాడని నేననుకోలేదు అందుకే ఆ రోజెంతో మురిసిపోయాను నీమీద నిజమైన ప్రేమతో అతను ఉంటే నాకంతకన్నా కావలసింది ఏముంది సుమతీ! కానీ నేను ఈర్ష్యపడాలనీ నామీద కసితో— నేను కనిపించినప్పుడల్లా శేఖర్ అమితంగా నీ మీద ప్రేమ-శృంగారం చూపుతూంటే మరొక ప్రక్క నన్ను దూషిస్తూ వుంటే యింక ఈ ఇంట్లో వుండాలని నాకులేదు సుమతీ! అతన్ని నీ మంచితనంతో మనిషిగా మార్చుకో, నాకు శేఖర్ మీద పుత్ర వాత్సల్యం తప్ప మరేం లేదు. నేను నా భర్త దగ్గరకు వెళుతున్నాను. ఎప్పుడైనా రావాలనిపిస్తే రండి. నన్ను అపార్థం చేసుకోవుకదూ!

నీ శ్రేయోభిలాషి
—మాధవి"

పుస్తకం చదవటం పూర్తిచేసి చాలా సేపు ఆలోచిస్తూ వుండిపోయింది మాధవి. అంతగా ప్రేమించిన తన భర్త ఆమెను ఎందుకీ వివాహం చేసుకున్నావని అడగకుండా అకారణంగా ఆమెపై కోపం పెంచుకోవటమేమిటి - ఆ పరిస్థితులలో మాధవే కాదు. ఏ స్త్రీ అయినా చేయగలిగే దింతే ముంటుంది. ఈ పుస్తకం ఆయన చదివేటట్టు చేయాలి! ఎలా? ఆ! ఆయనకు కథలంటే పిచ్చి. దీనికొక చక్కని పేరుపెట్టి కథగా మార్చి ఆయన చేత చదివేటట్టు చేస్తాను. మాధవి నిరపరాధని నిరూపిస్తాను. మళ్ళీ మాధవత్త ఈ యింట్లో హక్కు సంపాదించుకొనేలా చేస్తాను. అప్పటికిగాని నాకు మనశ్శాంతి కలుగదు. అని సుమతి ఒక నిశ్చయానికి వచ్చింది.

సృష్టిఆర్ట్స్
సంక్రాంతి, ఉగాది
తెలుగు
గ్రీటింగ్ కార్డుల సెట్
రు. 7.50
6 కార్డులు — ఎస్సార్టెడ్ సెట్
మనియార్డర్ లేదా పోస్టల్ ఆర్డర్ పంపితే బుక్ పోస్టులో పంపగలము. వి.పి.పి. లేదు. రిజిష్టర్డు పోస్టులో పంపగోరువారు అదనంగా రు. 2.50 పంపించితీరాలి.
Cards Crafts Classics
12-E Byramjung Bhadur Lane
Post Box No. 2421
Madras- 600 002

చెముడుకు చికిత్స
చెవి నుంచి చీము కారుట, చెవిలో గడగడ శబ్దం, చెవుడు లేదా చెవికి సంబంధించి ఏదేని అస్వస్థత పూర్తిగా నయం చేయబడును. ధర రు. 20/- పూర్తి కోర్సు రు. 50/- పని చేయనట్లు ఋజువైతే ధర వాపసు చేయబడును.
BASANT CHIKITSALAYA (DF)
P O Katri Sarai (Gaya)

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :
Samaj Kalyan (R.L. 78)
(P. O) Katri Sarai (Gaya)